ప్రజాశక్తి

గురువారం 7 మార్చి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కాంట్రాక్‌డర్!

- టెండర్ దశలోనే పిఎంజిఎస్‌వై, హైఇంపాక్ట్ రోడ్ల పనులు
- ఎన్నికల నేపథ్యంలో సుముఖత చూపని గుత్తేదారులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన రోడ్ల పనులు చేపట్టటానికి కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదు. గతానుభవాల దృష్ట్యా ప్రభుత్వం నుండి నిధులు విడుదల అవుతాయో...లేదోనని కాంట్రాక్టర్లు భయపడుతున్నారు. దీంతో రెండు, మూడు నెలలుగా పనులు ముందుకు కదట్లేదు. దాదాపు 155 కిలోమీటర్ల రోడ్డు పనులు, కొన్ని బ్రిడ్జీల పనులు టెండర్ దశలోనే ఉన్నాయి. కొన్నింటికి టెండర్లు వేసినా పనులు ప్రారంభించలేదు. టెండర్లు పడని పనులకు అధికారులు రీటెండర్లు పిలుస్తున్నా స్పందన కనిపించట్లేదు.

ఈనెలలోనే సార్వత్రిక ఎన్నికల కోడ్ సమీస్తున్న తరుణంలో ఇంత వరకూ పనులు ప్రారంభం కాకపోవటంతో ఇప్పటిలో రోడ్లకు

ప్రత్తిపాడు-చినకోండ్రుపాడు రహదారి

మోక్షం కలిగే పరిస్థితి కనిపించట్లేదు. దాదాపు సంవత్సరం, సంవత్సరంన్నర క్రితం నాటి ప్రతిపాదలనకు గత డిసెంబర్‌లో ఆమోదం లభించింది. ఎన్నికల సమయంలోనైనా రోడ్లు బాగుపడతాయని భావించారు. కానీ గుత్తేదారులు పనులు చేపట్టకపోవటంతో ఇప్పట్లో రోడ్లు బాగుపడే పరిస్థితి కనిపించట్లేదు. ఎన్నికలు నాలుగైదు నెలలు ఉన్నాయనంగా ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయటమూ గుత్తేదారులు ముందుకు రాకపోవటానికి కారణంగా తెలుస్తోంది. మరోవైపు గుంతలమయంగా మారిన అనేక రహదారుల్లో వాహనదారులు ప్రయాణించలేక నరకం చూస్తున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అధ్వానంగా మారిన రోడ్లతో ప్రభుత్వానికి ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.

ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పిఎంజిఎస్‌వై) కింద ఉమ్మడి గుంటూరు జిల్లాలో 95.18 కిలోమీటర్ల రోడ్లకు రూ.77.46 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో కేంద్ర ప్రభుత్వం రూ.45.97 కోట్లు, రాష్ట్రం రూ.31.31 కోట్లు 2లో

డాక్టర్ చంద్రశేఖర్‌కు సమస్యలు వివరిస్తున్న బాధిత రైతుల కమిటీ నాయకులు

బాధిత రైతుల దీక్ష శిబిరానికి చంద్రశేఖర్

- రైతులు, నాయకులతో పరిహారంపై కలెక్టర్ చర్చించాలని, తక్షణమే బీమా చెల్లించాలని డిమాండ్
- 6వ రోజుకు అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల రిలేదీక్షలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

అగ్ని ప్రమాదం వాటిల్లిన శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో పసుపు నిల్వచేసి నష్టపోయిన తమకు తక్షణమే బీమా పరిహారం చెల్లించాలని బాధిత రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలేదీక్ష శిబిరాన్ని టిడిపి గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం సందర్శించారు. రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ బీమా మొత్తం రూ.40 కోట్లు కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్ కమిషన్ బీమా కంపెనీలతో మాట్లాడి తక్షణం రైతులకు అందించాలన్నారు. జరిగిన నష్టానికి, బీమా ప్రీమియంకు ఉన్న తేడా మొత్తాన్ని ప్రస్తుత ప్రభుత్వం మారే లోపు చెల్లించాలని కోరారు. ఇది జరగకుంటే మరో రెండు నెలల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని, తామే ఆ మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పారు. నష్టం, బీమా, పరిహారంపై బాధిత రైతులతో కలెక్టర్ చర్చించి నిర్ణయం తీసుకోవాలని, ఈ బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. కోల్డ్ స్టోరేజీల్లో ఇలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత పసుపు రైతు కమిటీ కో-కన్వీనర్ ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నాశనం చేయడానికి, రైతులను దెబ్బతీయడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయని, అందుకే కార్పొరేట్ కంపెనీలకు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. సాగులో వచ్చే 2లో

ఆచార్య ఎన్‌జి రంగా యూనివర్సిటీలో రూ.110 కోట్లతో

సమీకృత పరిపాలన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి శాస్త్రవేత్తలు తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. లాంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ 2లో

కొండకు ఇలా వచ్చి వెళ్లండి..

- రూట్ మ్యాప్, పార్కింగ్ ప్రదేశాల వివరాలను వెల్లడించిన పల్నాడు జిల్లా ఎస్పీ
- పార్కింగ్ ప్రదేశాల సమాచారం కోసం ప్రత్యేక యాప్ రూపకల్పన
- సాయంత్రం నాలుగు గంటల తర్వాత ప్రభలను అనుమతించబోమని స్పష్టం

4లో

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వి.కృష్ణయ్య, గద్దె చలమయ్య, ఇతర నాయకులు

అప్పుడు హామీలు.. ఇప్పుడు దాడులు..

- రైతులపై కేంద్ర ప్రభుత్వ తీరు దారుణం
- హామీల అమలు కోసం 14న చలోఢిల్లీ
- కరపత్రం ఆవిష్కరణలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు ప్రధాని నరేంద్ర మోడీ రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ 14న ఢిల్లీలో జరిగే బహిరంగ సభకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో తరలిరావాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుతుంబాక భవన్‌లో రైతుసంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా చలోఢిల్లీ కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ 2021లో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీల అమలు కోసం ఢిల్లీకి బయలుదేరిన రైతుల్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, హర్యానా ప్రభుత్వం సరిహద్దుల్లోనే అడ్డగించి అనేక విధాలుగా ఆటంకపరుస్తున్నాయని అన్నారు. కందకాలు తవ్వడం, మేకులు నాటడం, భారీ కేడ్లు, ముళ్ల కంచెలు పెట్టడం, వాటర్ క్యాన్లు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడంతోపాటు డ్రోన్ల ద్వారా 2లో

అంబరాన్నంటిన బాలల సంబరాలు

8లో

మహిళలు మరింతగా రాణించాలి

ప్రజాశక్తి - తెనాలి : ఆంధ్రా ప్యారిస్ మునిసిపల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' చేశారు. చైర్‌పర్సన్ టి.రాధిక మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి పురుషులతో సమానంగా రాణిస్తూ, ఇటు ఇంటి బాధ్యతలతో పాటు, ఉద్యోగ, సమాజ సేవలలో పాలు పంచుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తోపాటు వైస్ చైర్ పర్సన్ ఎ.నాగవేణి, అసిస్టెంట్ కమిషనర్ కె.అనూష, హెల్త్ ఆఫీసర్ కె.హెచ్.నిర్మల, అసిస్టెంట్ ఇంజనీర్ పి.లక్ష్మీ ప్రసన్న దీప్య, శానిటరి ఇన్స్పెక్టర్ వై.అనుపమను సన్మానించారు. వైస్‌చైర్మన్ ఎం.హరిప్రసాద్, ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎ.రామచంద్రరావు, మేనేజర్ కె.అప్పలరాజు, అసిస్టెంట్ సిటీప్లానరన్లు సుధాకర్, సుబ్బారావు, రెవెన్యూ ఆఫీసర్ సోమశేఖర్ యాదవ్, ఆర్ఐ బి.మోహనకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మండల కేంద్రమైన మేడికొండూరు సచివాలయం-2లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఆడ పిల్లలకు 18 ఏళ్ళు, మగ పిల్లలకు 21 ఏళ్లు వచ్చాకే పెళ్లిళ్లు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి తెలిపారు. లేకుంటే పది రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని వివరించారు. హెడ్ కానిస్టేబుల్ సాదిక్, సిహెచ్ఒ రమణరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : వడ్డేశ్వరంలో రూ.9 లక్షలతో సిసి రోడ్డుకు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. వారం రోజుల్లోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. వైసిపి మండల అధ్యక్షులు ఎ.శివనాగేశ్వరరావు, నాయకులు కె.రాఘవరావు, కె.మల్లికార్జునరావు, షేక్ మీరావాలి, జి.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వడ్డేశ్వరం కొత్త మసీదు ఏరియాలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మంగళగిరి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అక్కల సత్యనారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

తెప్పోత్సవం కోసం పరిశీలిస్తున్న ఉపకమిషనర్, ధర్మకర్తల మండలి చైర్మన్

ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి : పెదకాకాని మల్లేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజున భ్రమరాంబ అమ్మవారిని స్వర్ణకవాలంకృత అలంకారంలో అలంకరించారు. భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివార్లు పెళ్లికుమార్తె, పెండ్లికుమారిడి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవస్థాన అన్నప్రసాద భవనంలో అన్నప్రసాద వితరణ చేశారు. సందర్శకులకు అసౌకర్యం కలగకుండా ఉపకమిషనర్ దాసర శ్రీరామవరప్రసాద్, ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, ఉదయం 8.30 గంటలకు పంచహారతులు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచగవ్యప్రాసన, దీక్ష ధారణ, త్రిశూలపూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 10.30 గంటలకు ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహించారు. గురువారం వనదుర్గాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిస్తారని, సాయంత్రం ఆరు గంటలకు నరనంది వాహనంపై గ్రామోత్సవం జరుగుతుందని ఉపకమిషనర్, ధర్మకర్తల మండలి చైర్మన్ కోరారు. తొలిరోజు కార్యక్రమంలో చైర్మన్ ఎ.శివశంకరరావు దంపతులు, పాలక మండలి సభ్యులు కె.శివరత్నాలు, కె.నాగేశ్వరమ్మ, ఎం.జ్యోతి పాల్గొన్నారు.

మతోన్మాద, కార్పొరేట్ బిజెపిని ఓడించాలి : సిపిఎం

ప్రజాశక్తి - మాచర్ల

మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తేవడంతోపాటు దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో వెంకటరత్నం అధ్యక్షతన బుధవారం జరిగిన సిపిఎం డివిజన్ విస్తృత సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. బిజెపి ప్రభుత్వంలో మోడీ ప్రధానిగా దేశం ప్రమాదకర స్థితికి చేరుకున్నదన్నారు. పేదలపై భారాలు, పెట్టుబడుదారులకు వరాలుగా పాలన ఉందన్నారు. రూ.110 లక్షల కోట్ల అప్పులు ఎందుకు చేశారో ప్రజలకు ప్రధాని మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా రైతులను మోసగించిందని, హామీల అమలు కోసం పోరాడుతున్న రైతులపై కాల్పులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. 80 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు మోడీ యత్నిస్తున్నారని అన్నారు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశాన్ని అధ్యక్షత తరహా పాలనవైపు తీసుకెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

బిజెపిని, ఆ పార్టీకి కొమ్ముకాస్తున్న రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేనను ఓడించాలని కోరారు. సమావేశంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు వై.సురేష్, బి.మహేష్, వి.వెంకట్రావు, కె.రమణ పాల్గొన్నారు.

పరిశోధనల్లో నూతన పద్ధతులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రపంచవ్యాప్తంగా దినదినాభివృద్ధి చెందుతున్న పరిశోధనా రంగంలో నూతన మెలకువలు, నూతన పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఉందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సూచించారు. 'అడ్వాన్స్డ్ రీసెర్చ్ మెథడాలజీ' అంశంపై వర్సిటీ విద్యా విభాగం ఆధ్వర్యంలో రెండ్రోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. ప్రారంభ సభలో విసి రాజశేఖర్ మాట్లాడుతూ పరిశోధనలో ఎక్స్‌పెరిమెంటల్ పద్ధతులను వినియోగిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. పరిశోధన ఫలితాలు సమాజాభివృద్ధికి, మానవాభ్యున్నతికి దోహదపడాలని సూచించారు. ద్రవిడ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ డి.శ్రీనివాస కుమార్ కీలకోపన్యాసం చేస్తూ పరిశోధన పద్ధతుల్లో ప్రధానంగా శాంపిలింగ్ మెథడ్ వినియోగించాలని సూచించారు. వర్క్‌షాపు ఉద్దేశాన్ని డైరెక్టర్ డాక్టర్ పి.బ్రహ్మాజీరావు వివరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.స్వరూపారాణి, విద్యా విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ జె.ఆర్.ప్రియదర్శిని, ప్రొఫెసర్లు ఎ.చంద్రమోహన్, బి.పద్మనాభయ్య, వి.లాజర్, టి.షారోన్ రాజు, వి.రవి, కె.సుమలత, డాక్టర్ జి.చక్రవర్తి, డాక్టర్ జె.సూరజ్ మోహన్, వర్క్ షాప్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.వసంతరావు, సభ్యులు డాక్టర్ టి.సందీప్ పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న వీసీ పి.రాజశేఖర్

కోర్టు ఆర్డర్ ప్రకారం సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులకు నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి : కోర్టు తీర్పు ప్రకారం ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులకు నష్టపరిహారం అందించాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు కోరారు. బుధవారం తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీ కార్యాలయం వద్ద జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. 330 మంది కార్మికులు ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యం కోట్లాది రూపాయలు బకాయిలు పడి ఉంది. న్యాయంగా తమకు రావాల్సిన బకాయిలు రావాలని సంవత్సరాల తరబడి కార్మికులు న్యాయ పోరాటంతో పాటు ఆందోళనలు కొనసాగించారు. కార్మికులకు నష్టపరిహారం విషయంలో యాజమాన్యం మొదటి నుంచి నిర్లక్ష్య ధోరణి అవలంభించిందని కార్మికులు తెలిపారు. చివరకు కోర్టు ఇచ్చిన తీర్పు కూడా పక్కన పెట్టి కొంత మంది బడా పెట్టుబడిదారుల చేతుల్లోకి భూములు వెళ్లే విధంగా యాజమాన్య ధోరణి ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అన్యాక్రాంతమైన ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ భూములను కాపాడాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీ ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ నెల 11వ తేదీ కార్మికుల కుటుంబాలతో కలిసి నిరసనకు సమావేశం తీర్మానించింది. సమావేశంలో సిఐటియు నాయకులు వి.దుర్గారావు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు టి.వెంకటయ్య, డి.సామ్యేలు, ఎ.చెన్నయ్య, కె.ఆదినారాయణ, కె.కృష్ణబాబు పాల్గొన్నారు.

కాంట్రాక్‌డర్!

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తుంది. పనులు చేపట్టాక మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తేనే తర్వాత ఇన్‌స్టాల్‌మెంట్‌ను కేంద్రం విడుదల చేస్తుంది. లేదంటే నిధులు ఆగిపోతాయి. గతంలో చేసిన పనులకు పెద్ద ఎత్తున బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పుడు పనులు చేసినా బిల్లులు వస్తాయనే నమ్మకం లేదని కాంట్రాక్టర్లు అంటున్నారు. దీంతో పనులు చేయటానికి సుముఖత చూపట్లేదు. పిఎంజిఎస్‌వై కింద మొత్తం 14 రోడ్డు పనులకుగాను 8 పనులకు టెండర్లు పూర్తి అయినా కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు. మరో 6 పనులు టెండర్ దశలోనే ఉన్నాయి. ఇదే స్కీమ్ కింద బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి రూ.83.49 కోట్ల అంచనాతో మంజూరైన 10 పనులకుగాను 2 పనులకే టెండర్లు పూర్తి అయ్యాయి.

రాష్ట్ర ప్రభుత్వ హై ఇంపాక్ట్ (అధిక ప్రాధాన్యం) రోడ్లు పేరుతో గుర్తించిన 63 కిలోమీటర్ల రోడ్డు పనులు నాబార్డు ద్వారా చేపట్టటానికి అనుమతులు మంజూరు చేసింది. వీటిల్లో 12 పనులకు గాను 10 టెండర్ దశ పూర్తికాగా, రెండు టెండర్ దశలోనే ఉన్నాయి. హైం ఇంపాక్ట్ రోడ్లు కూడా ఎక్కడా పనులు ప్రారంభం కాలేదు. ఇవే కాకుండా తాజాగా ఎస్‌డిఆర్‌ఎఫ్ కింద 577 కిలోమీటర్ల మేర రోడ్లకు ప్యాచ్ వర్కుల కోసం మంజూరైన పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి. ప్యాచ్ వర్క్‌లైనా ఎన్నికల్లోపు పూర్తవుతాయో లేదో చెప్పలేని పరిస్థితి. ఎన్నికల్లోపు పిఎంజిఎస్‌వై, హైఇంపాక్ట్ రోడ్లు ఎక్కడైనా ఒకటి రెండు ప్రారంభించినా ఎక్కువ భాగం పనులు ముందుకు కదిలే పరిస్థితి కనిపించడం లేదు.

సమీకృత పరిపాలన భవనం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ (ఐఎబి)ని బుధవారం సాయంత్రం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి సిఎం జగన్ వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం శంకుస్థాపనతో వదిలేసిన పరిపాలనా భవనాన్ని రూ.110 కోట్లతో సిఎం జగన్ పూర్తి చేయించారన్నారు. ఈ భవనం అనేకమంది శాస్త్రవేత్తలకు ఉపయోగపడి రైతులకు మరింత సేవలందించే అవకాశం ఉంటుందన్నారు. వర్సిటీ వీసీ డాక్టర్ శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ విశ్వవిద్యాలయం సమీకృత పరిపాలన భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎంతో మంది రైతులకు సాంకేతిక సలహాలిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తులు సాధించేలా సలహాలిస్తూ, నిరంతరం రైతులకు అందుబాటులో శాస్త్రవేత్తలు ఉంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో వర్సిటీలో 5.2 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ సౌత్ అండ్ నార్త్ బ్లాక్‌లను నిర్మింస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ల బృందం, బోర్డు మెంబర్లు, శాస్త్రవేత్తలు, బోధనా సిబ్బంది, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

బాధిత రైతుల దీక్ష శిబిరానికి చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

నష్టాలతో అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతు ఆత్మహత్యలను నివారించాలంటే గిట్టుబాటు ధరలు కల్పించాలని, రుణ విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తొలుత పరిహారం కోసం బాధిత రైతుల తరుపున వినతిపత్రాన్ని చంద్రశేఖర్‌కు అందించారు. ఉదయం ఆరవ రోజు దీక్ష శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే ముమ్మినేని వెంకటసుబ్బయ్య ప్రారంభించారు పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్, పసుపు బాధిత రైతు కమిటీ కన్వీనర్ వి.వెంకటరామయ్య, నాయకులు కె.రాజశేఖర్‌రెడ్డి, జె.బాలరాజు, రైతులు బి.నాగేశ్వరరావు, ఎస్.సుబ్బారావు, ఎ.వెంకటప్పరెడ్డి, జె.రామాంజనేయులు, జె.శ్రీనివాసరావు, జి.సుబ్బారావు, టిడిపి నాయకులు జి.వెంకటరావు, కె.శ్రీఅనిత పాల్గొన్నారు.

అప్పుడు హామీలు.. ఇప్పుడు దాడులు..

(మొదటి పేజీ తరువాయి)

విషవాయువులను చిమ్మించడం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ చర్యల వల్ల అనేక మంది రైతులు కళ్ళ చూపును, వినికిడి శక్తినీ కోల్పోయారని చెప్పారు. కాల్పుల్లో యువరైతు శుభకరణసింగ్ మృతి చెందాడని, మరో ముగ్గురు గుండె ఆగి చనిపోయారని గుర్తు చేశారు. 100కు పైగా ట్రాక్టర్లు ధ్వంసమయ్యాయని తెలిపారు. ఈ సంఘటనలను టీవీ ఛానళ్లు, ఇతర ప్రసార మాధ్యమాల్లో ప్రచారం కాకుండా నిలిపివేశారని విమర్శించారు. ఈ కాలంలో నాలుగు సార్లు చర్చలు సాగించినా ఏ మాత్రమూ పురోగతి లేదన్నారు. పంటలకు మద్దతు ధర చట్టాన్ని గురించి ఇచ్చిన హామీపై మంత్రులు చర్చించడం లేదన్నారు. రైతులు కోరుతున్న మద్దతు ధర చట్టం చేస్తే ప్రభుత్వంపై రూ.11 లక్షల కోట్లకు పైగా ఆర్థిక భారం పడుతుందంటూ చెబుతున్నా అంత భారం పడదని ఆర్థిక నిపుణులు తేల్చారని వివరించారు. ఈ నేపథ్యంలో 540 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ బహిరంగ సభ జరగనుందని, అందులో భాగంగానే మండల, జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో, చలో ఢిల్లీలో రైతులు, కూలీలు పాల్గొనాలని కోరారు. తొలుత ఢిల్లీ రైతు ఉద్యమంలో చనిపోయిన రైతులకు సమావేశం సంతాపం తెలిపింది. పల్నాడు జిల్లాలోని వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించింది. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గద్దె చలమయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి ఎవిఎన్ గోపాలరావు, నాయకులు ఎం.నరసింహారావు, ఎ.ఆంజనేయులు, కె.రామారావు, బి.నాగేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, జి.జాలయ్య పాల్గొన్నారు.

Notice
IN THE COURT OF THE PRL . JUNIOR CIVIL JUDGE:: SATTENAPALLI
I.A.No.781/2021 in O.S.No.535/2019

Between:
Bommu Naga Jyothi, W/o.Venkata Rami Reddy, R/o.Door No.2-89, Atmakur (Vil), Mangalagiri (Md) Guntur Dist.
.... Petitioner/Plaintiff
And
Lella Krishna Reddy and Others
.... Respondents/Defendants

To,
R-2/D-2: Lella Vishnu Vardhani (Proposed 2nd Respondent/ Defendant), D/o.Gopi Reddy, R/o.Jangamaguntla Palem (Vil), Medikonduru (Md), Guntur Dist.

పై తెలిపిన పిటీషనరు/ వాది ఐ.ఎ.నెం.781/2021 ఇన్ ఓ.యస్.నెం.535/2019 లోమిమ్ములను అనగా 2వ రెస్పాండెంట్‌ను 2వ ప్రతివాదిగా మెయిన్ దావాలో చేర్పించవలసినదిగా U/o.1 Rule 10(4) and U/o. VI Rule 17 Sec 151 CPC పిటీషను దాఖలు చేసియుండి మీకు శ్రీ కోర్టు మరియు రిజిస్టరు పోస్టు ద్వారా పలుమార్లు నోటీసులు పంపినను తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము ది:02-04-2024కి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉ. గం.10-30 ని.లకు పైకోర్టు వారు ఎదుట మీరు స్వయంగా గాని మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.02-04-2025

అట్లూరి శివరామకృష్ణారెడ్డి,
బి.లక్ష్మీ కోటేశ్వరరావు,
అట్లూరి కీర్తిరెడ్డి,
పిటీషనర్/ వాది తరఫున అడ్వకేట్స్,
గుంటూరు, సెల్:95530 51515

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టులో
IP No. 89/2023

1. Sri Yarlagadda Sivaiah, S/o Singaiah, Aged about 65 years,
2. Sri Dhavuluri Ramesh, S/o Ambaiah, Aged about 60 years,
3. Sri Dhavuluri Subbarao, S/o Ambaiah, Aged about 64 years,
4. Sri Poda Subbarao, S/o Chenchaiah, Aged about 72 years,
5. Sri Boppana Srinivasarao, S/o Ramulu, Aged about 52 years,
6. Sri Karanam Hari Babu, S/o Lakshmaiah, Aged about 55 years,
7. Sri Karanam Thathaiah, S/o Lakshmaiah, Aged about 55 years,

.....Petitioners/Creditors

Petitioner No.1 is residing at Yagnasalapet, Karamchedu Mandal, Bapatla District Petitioner Nos.2 to 5 are residing at Gonasapudi Village, Chinnaganjam Mandal, Prakasam District Petitioner Nos.6 &7 are residing at Chintagumpalle Village, Chinnaganjam Mandal, Prakasam District

Vs

1. Sri Kodali Dharma Rao, S/o Paparao, Aged about 70 years, r/o Kodavalivari palem Village, Karamchedu Mandal, Bapatla District (old Prakasam District)
2. Smt Kurapati Parvathi, W/o Rama Mohan Rao, Aged about 46 years, r/o Sudavaripalem, Chilakaluripet Town & Mandal, Palnadu District
3. Smt Avula Chandu, D/o Subbarao, Aged about 38 years, r/o Sudavaripalem, Chilakaluripet Town & Mandal, Palnadu District.

....Respondents

ఇందుమూలముగా యావన్మందికి ఈ పత్రికా ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు I.P No. 89/2023 నందు 1వ రెస్పాడెంటు అయిన శ్రీ కొడాలి ధర్మారావు గారిని దివాలాదారునిగా ప్రకటించమని మరియు వారి నుండి పిటిషన్ ఆస్తులను కొనుగోలు చేసిన రెస్పాడెంట్లు 2 మరియు 3వ వారలు అయిన శ్రీమతి కూరపాటి పార్వతి మరియు శ్రీ ఆవుల చందు గారల దస్తావేజులు చెల్లవని తీర్మానించమని కోరుచూ పిటిషనర్లు అయిన క్రెడిటార్స్(రుణదాతలు) పై I.P No.89/2023 దాఖలు చేసినందున ఇంకను ఎవరైనా 1వ రెస్పాడెంటుకు రుణములను ఇచ్చిన రుణదాతలు ఉన్నట్లయితే వారు స్వయముగా గాని, వారి యొక్క అధీకృత న్యాయవాది ద్వారా కానీ ది.25-03-2024న ఉదయం 10-30గంIIలకు పై కోర్టు వారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలను తెలుపు నిమిత్తము లేదా వారిని కూడా పై I.P No. 89/2023 నందు పార్టీలుగా చేర్చవలసినదిగా కోరు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది.

వాయిదా తేది: 25-03-2024.

కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట. సెల్ : 98481 69280

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం 19వ వార్డు ఎస్టీ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. గ్యాస్ లీకై జరిగిన ఈ ప్రమాదంలో ఇళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి.. ఆస్తి నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు వైసిసి నియోజకవర్గ సమన్వయకర్త అంబటి

మురళీకృష్ణ బుధవారం సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శిం చారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.. గుం టూరు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వం నుండి కూడా తగిన సాయం చేయాలని కలెక్టర్ ని కోరారు. అగ్ని ప్రమాద బాధితులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధితులకు నగదు రూపంలో ఆర్థిక సాయం అందజేశారు. కాగా, కాలనీలోని ఏడు పూరిళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఇండ్లలోని సామాన్లు, దుస్తులు, సర్వం పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఏడు ఇండ్లలో 9 కుటుంబాలు నివసిస్తున్నాయి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) : బాపట్ల
ఐ.పి. నెం. 23/2023

ఎదిరి :
పిడుగు వెంకటరమణమూర్తి ... పిటీషనర్
మరియు
కాశీమహంతి వెంకటేష్ & 2 వగైరాలు...రెస్పాండెంట్టు,

శ్రీ కాశీ మహంతి వెంకటేష్, తండ్రి : లేటు నాగేశ్వరరావు, హిందువు, వయస్సు 40 సంIIలు, వ్యాపారం, ఆర్/ఓ. డోర్ నెం. 9-6-1, 11వ వార్డు, మన్నెవారి వీధి, నిడుబ్రోలు గ్రామం, పొన్నూరు జెసిజెసీ

పై నెంబరు ఐ.పి. నెం. 23/2023లో పిటీషనర్ అయిన శ్రీ పిడుగు వెంకటరమణమూర్తి గారు నిన్ను ఇన్‌సాల్వెంట్‌గా తీర్మానించి పిటీషన్ షెడ్యూల్డ్ దాఖలా ఆస్తిని 3వ రెస్పాండెంట్ గారిని స్వాధీనం చేసుకొని పిటీషనర్ యొక్క ప్రోనోట్ బాకీ చెల్లించవలసినదిగా దాఖలు చేయగా శ్రీకోర్టువారు మీ యొక్క అభ్యంతరాలు తెలుపుకొనుటకు నీకు చాలా పర్యాయములు నోటీసులు పంపగా మీరు శ్రీ కోర్టువారి నోటీసులను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారని శ్రీ కోర్టువారు భావించి మీ యొక్క నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయ వలసినదిగా ఆదేశించియున్నారు. కావున మీరు ది. 08-04-2024 ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు వున్న అభ్యంతరములను తెలియజేసు కొనవలెను. లేనిచో మీ పరోక్షములో విచారించి తీర్మానించెదరని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 08-04-2024

ఇట్లు
మల్లెల ఈరేసు
దాంద్రపాటి నాసరమ్మ,
అడ్వకేట్స్ & నోటరీ,
పొన్నూరు - 522124

పొన్నూరు
ది.6-3-2024. **సెల్ నెం : 94405 18613.**

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఐ.పి. 5/24

కోడూరు వెంకటేష్ ... పిటీషనర్
వర్సెస్
పుప్పాల శ్రీనివాసరావు & వగైరాలు ... రెస్పాండెంట్లు

1) పుప్పాల శ్రీనివాసరావు తండ్రి : సుబ్బారావు @ సాంబశివరావు, యాజిలి విలేజ్, కర్లపాలెం మండలం, బాపట్ల జిల్లా.
2) వేములపల్లి ఫణీంద్రబాబు, తండ్రి : మురళీధర్, వ్యాపారం, ప్లాట్ నెం. 290, సుభాష్‌నగర్, హనుమాన్ టెంపుల్ దగ్గర, ఖుద్దుబుల్లాపూర్-500055, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.
3) విడియాల సందీప్, తండ్రి : లేటు సుబ్రమణ్యం, వ్యాపారం, మోటుమర్రివారి వీధి, తెనాలి. కొత్తపేట మెయిన్ స్టేట్‌బ్యాంక్ ఎదురు, కొత్తపేట, తెనాలి.

పై నెంబరు పిటీషనరు పై కోర్టువారి యెదుట తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై నెంబరు పిటీషన్ దాఖలు చేసినాడు. శ్రీ కోర్టు ఈ పేపరు ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు ఇవ్వమని ఉత్తర్వులు చేసినారు. కావున పై రెస్పాండెంట్లుకు గాని, మరి ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో ది. 27-3-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 27-3-2024
తెనాలి **కోటంరాజు గీతామాధవి,**
ది.5-3-2024 **పిటీషనరు తరపు అడ్వకేటు.**

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు లోని వైసిపి కార్యాలయం సమీపంలో బుధవారం రోడు ప్రమాదం జరిగింది. ఫిరంగిపురం గ్రామానికి చెందిన చిమట పెద్దిరాజు అమరావతి వెళుతుండగా. ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో పెద్దిరాజు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పెద కూరపాడు ఎస్సై వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, నంబూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 9/2024 **తేది. 02-03-2024**

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలము, నంబూరు గ్రామ పంచాయితీకి 2024-2025 సంIIమునకు ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన విధముగా టెండరు పద్ధతిపై గ్రామ పంచాయతీ వారి టెండరు షరతులకు లోబడి ప్రజారోగ్య పనులు మరియు ఇతర పనులు చేయుటకు వ్యక్తుల సేవలు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండర్లను గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచే గాని ది. 11-3-2024 సోమవారము ఉదయం 10-00 నుండి మధ్యాహ్నం గం.1-00 వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం. 3-00ల వరకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరు ఫారము నకు జతపరచవలెను. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూII
1.	**2024-2025వ సంIIమునకు టెండరు పద్ధతిపై కావలసిన వ్యక్తుల సేవలు**	
	1. స్వీపరు కం డ్రైయిన్ క్లీనర్లు - 40 (నలుబది)	రూ. 100/-
	2. ఎలక్ట్రీషియన్లు - 2 రెండు	రూ. 100/-
	3. పి.డబ్ల్యూ.యస్ స్కీము వర్కర్లు - 6 ఆరు	రూ. 100/-
	4. మైక్రో ఫిల్టర్ ఆపరేటర్ - 1 ఒకటి	రూ. 100/-
	5. కార్యాలయపు నైట్ వాచ్‌మెన్ - 1 ఒకటి	రూ. 100/-
	6. ఆర్.ఓ.ప్లాంట్ వర్కర్లు - 2 రెండు	రూ. 100/-
	7. ట్రాక్టరు డ్రైవర్లు - 3 మూడు	రూ. 100/-

స్థలము:- నంబూరు
తేది :- 02.03.2024

సంII షేక్ మహబూబ్ సుభాని
పంచాయతీ కార్యదర్శి, నంబూరు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, నంబూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 9/2024 **తేది. 02-03-2024**

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలము, నంబూరు గ్రామ పంచాయితీకి 2024-2025 సంIIమునకు ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన విధముగా టెండరు పద్ధతిపై గ్రామపంచాయతీ వారి టెండరు షరతులకు లోబడి ప్రజారోగ్య సామానులు, పి.డబ్ల్యూ.ఎస్. సామానులు, కరెంటు సామానులు, స్టేషనరీ సామానులు, చేతిపంపు సామానులు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని ది. 11-03-2024 సోమవారం ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 1-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 2-00 గం.ల వరకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరు ఫారము నకు జతపరచవలెను. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూII
	2024-2025వ సంIIనకు కావలసిన సామానులు	
1.	2024-25వ సంIIనకు పంచాయతీ ప్రజారోగ్య సామానులు	రూ.300/-
2.	2024-25వ సంIIనకు పి.డబ్ల్యూ.ఎస్. సామానులు	రూ.300/-
3.	2024-25వ సంIIనకు కరెంటు సామానులు	రూ.300/-
4.	2024-25వ సంIIనకు స్టేషనరీ సామానులు	రూ.300/-
5.	2024-25వ సంIIనకు చేతిపంపు సామానులు	రూ.500/-

స్థలము:- నంబూరు
తేది :- 02.03.2024

సంII శ్రీమతి నంబూరు జ్యోతి
సర్పంచ్, గ్రామపంచాయతీ, నంబూరు

సంII షేక్ మహబూబ్ సుభాని
పంచాయతీ కార్యదర్శి, నంబూరు.

గ్రామపంచాయతీ కార్యాలయం, లాం

ఆర్.ఓ.సి. నెం. 07/2024 **తేది : 06-03-2024**

గుంటూరుజిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామపంచాయతీకి 2024-2025 సంIIనకు సంబంధించి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు ప్రభుత్వ రేట్లకు లోబడి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి మరియు లాం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, మార్జిన్లు బిల్డింగులపైన గల హోర్డింగ్‌లు మరియు ప్రకటన బోర్డుల పన్ను వసూలు చేసుకొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 20-03-2024వ తేదీ సాయంత్రం 3-00 గం.ల వరకు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1.	2024-25 సంIIనకు గ్రామపంచాయతీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	500-00
2.	2024-25 సంIIనకు గ్రామపంచాయతీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	500-00
3.	2024-25 సంIIనకు గ్రామపంచాయతీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	500-00
4.	2024-25 సంIIనకు గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	500-00
5.	2024-25 సంIIనకు గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు, మార్జిన్లు, బిల్డింగులపై మరియు ఇతర ప్రదేశములలో గల హోర్డింగులు మరియు ప్రకటనల బోర్డులకు ప్రకటన పన్ను వసూలు చేసుకొనుటకు	2000-00

ప్రదేశం : లాం
తేది : 6-3-2024
సూచన : గ్రామపంచాయతీ నిధుల లభ్యత మేరకు బిల్లుల చెల్లింపులు చేయగలవారము.

సం/- ఈ.శ్రీనివాసరెడ్డి,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, లాం.

గ్రామపంచాయతీ కార్యాలయం, లాం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 07/2024 **తేది : 06-03-2024**

గుంటూరుజిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 20-03-2024వ తేదీ సాయంత్రం 4-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 4-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరుల దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	అవసరమగు పోస్టుల సంఖ్య
1.	2024-25 సంIIనకు టెండరు పద్ధతిపై అవసంమగు స్వీపరు పోస్టులు (1-4-2024 నుండి 31-3-2025 వరకు)	9
2.	2024-25 సంIIనకు టెండరు పద్ధతిపై అవసంమగు డ్రెయిన్ క్లీనర్ పోస్టులు కొత్తవి (1-4-2024 నుండి 31-3-2025 వరకు)	8
3.	2024-25 సంIIనకు టెండరు పద్ధతిపై అవసంమగు పైప్‌లైన్ ఫిట్టర్ కం ఎలక్ట్రీషియన్ పోస్టు (1-4-2024 నుండి 31-3-2025 వరకు)	1
4.	2024-25 సంIIనకు టెండరు పద్ధతిపై అవసంమగు పిడబ్ల్యుఎస్ ఫిట్టర్ పోస్టులు (1-4-2024 నుండి 31-3-2025 వరకు)	2
5.	2024-25 సంIIనకు టెండరు పద్ధతిపై అవసంమగు పిడబ్ల్యుఎస్ వాచ్‌మెన్ పోస్టు (1-4-2024 నుండి 31-3-2025 వరకు)	1
6.	2024-25 సంIIనకు టెండరు పద్ధతిపై అవసంమగు పిడబ్ల్యుఎస్ పంపు ఆపరేటర్ పోస్టు (1-4-2024 నుండి 31-3-2025 వరకు)	1
7.	2024-25 సంIIనకు టెండరు పద్ధతిపై అవసంమగు ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1-4-2024 నుండి 31-3-2025 వరకు)	1
	మొత్తము	**23**

ప్రదేశం : లాం
తేది : 6-3-2024
సూచన : పై తెలిపిన టెండరు ప్రకటన యందు చూనిన సిబ్బంది నియామకానికి సంబంధించి, సిబ్బంది యొక్క పోస్టుల సంఖ్యలో మార్పులు చేయుటకు మరియు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే టెండర్లు రద్దు చేయు అధికారము గ్రామపంచాయతీకి కలదు.

సం/- ఈ.శ్రీనివాసరెడ్డి,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, లాం.

రేపు తల్లం బ్రహ్మయ్య 23వ వర్ధంతి సభ

ప్రజాశక్తి - అమరావతి : సిపిఎం నాయకులు, మాజీ సర్పంచ్ తల్లం బ్రహ్మయ్య 23వ వర్ధంతి సభ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అమరావతిలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహిస్తామని ఆ పార్టీ మండల కార్యదర్శి బి.సూరిబాబు బుధవారం తెలిపారు. సభకు సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయకుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు హాజరవుతారని చెప్పారు. సర్పంచ్‌గా అమరావతి అభివృద్ధికి బ్రహ్మయ్య విశేషంగా పాటుపడ్డారని, విలువైన తన సొంత స్థలాలను గ్రంథాలయానికి, పాఠశాలకు, సిపిఎం కార్యాలయానికి అందించారని చెప్పారు. తుదిశ్వాస విడిచేవరకూ కార్మిక, కర్షక, ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా కృషి చేశారని అన్నారు.

ఉత్తమ డిఎల్‌పిఒగా రమణయ్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లాలో గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ద్వారా గుంటూరు జిల్లా డిపిఆర్సి జిల్లా పరిషత్, ఐటిసి ద్వారా నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్యకు అవార్డను అందజేశారు. ఈ సందర్భంగా రమణయ్య ప్రజాశక్తితో మాట్లాడుతూ ఉత్తమ డివిజనల్ పంచాయతీ అధికారిగా ఎంపిక ఇవ్వడం పట్ల ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు తమ బాధ్యతను మరింతగా పెంచిందని భావిస్తున్నట్లు చెప్పారు.

ఎన్నికల నోటిఫికేషన్ లోగా వరికపూడిసెల పనులు చేపట్టాలి

లేకుంటే ప్రాజెక్టు సాధన సమితి తరుపున ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు ప్రాంత ప్రజల తాగునీరు, సాగునీరు అందించే ప్రజల చిరకాల వాంఛ అయిన వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో వైసిపి ప్రభుత్వం చిత్తశుద్ధి వహించి చివరిగా జరిగే మంత్రివర్గం సమావేశంలోనైనా నిధులు కేటాయించాలని సిపిఎం పల్నాడు జిల్లా కమిటి సభ్యులు కె.హనుమంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ప్రాజెక్ట్‌కు సిఎం జగన్ గతేడాది డిసెంబర్ 15న శంకుస్థాపన చేసిన సందర్భంలో మొదటి దశలో భాగంగా వెల్దుర్తి మండలంలో 24 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు రూ.340 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించినా ఒక్క రూపాయి కూడా ఇప్పటికీ విడుదల చేయాలేదని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 70 ఏళ్లగా రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాలు పోరాడుతున్నాయని గుర్తు చేశారు. ఎన్నికలప్పుడు పాలక పార్టీలు దీనిపై హామీనిస్తున్నా అనంతరం ప్రజల్ని మోసం చేస్తున్నాయని విమర్శించారు. గత ఎన్నికల్లో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, యర్రగొండపాలెం ఎమ్మెల్యే, మంత్రి ఆదిమూలపు సురేష్ ఇదే చేశారని గుర్తు చేశారు. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని నాలుగు నియోజకవర్గాలు 8 మండలాల్లో లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందాలంటే 3500 కోట్ల నిధులు కేటాయించాలని, మొదటి విడతగా రూ.1236 కోట్లు విడుదల చేయాల్సి ఉందని తెలిపారు. తొలుత అటవీ శాఖకు, నీటిపారుదల శాఖలకు రూ.14.70 కోట్లు కేటాయిస్తే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాటలు నీటి మూటలయ్యాయని, ప్రాజెక్టు నిర్మాణానికి త్వరలో నిధులు కేటాయిస్తామని చెప్పిన అంబటి రాంబాబు మాటలు ఆచరణలోకి రాలేదని విమర్శించారు. వరికపూడిసెలను ఉపయోగించుకుని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎన్నికల్లో గెలవాలను కుంటున్నారని ఎద్దేవ చేశారు. జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, ఇతర ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై మంత్రివర్గంలో ఒత్తిడి తెచ్చి నిధులు సాధించాలని కోరారు. ఎన్నికల నోటిఫికే షన్‌లోగా పనులు ప్రారంభించకుంటే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా వరికెపూడిసెల సాధన సమితి తరుపున పోటీ చేస్తామని స్పష్టం చేశారు.

నేటి నుండి మూడ్రోజులపాటు సాగరమాత ఉత్సవాలు

ఏర్పాట్లు పూర్తి - మతాలకు అతీతంగా హాజరుకానున్న సందర్శకులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

సాగర్‌లోని కృష్ణా నది తీరానున్న మేరీ మాత (సాగర్ మాత) ఆలయ ఉత్సవాలకు ఏర్పాటు పూర్తయ్యాయి. గురువారం నుండి మూడ్రోజులపాటు ఉత్సవాలకు అన్ని మతాల వారూ వస్తుంటారు. దేశంలోనే భారతీయ సంప్రదాయ రీతులతో నిర్మించిన తొలి క్రైస్తవమందిరంగా ఈ ఆలయానికి పేరుంది. ధూప, దీప, నైవేధ్యాలు, కొబ్బరికాయలు కొట్టడం, అగర్ బత్తీలు వెలిగించడం, హారతి, తలనీలాలు సమర్పించటం తదితర కార్యక్రమాలన్నీ హిందు పద్ధతిలో జరిగే క్రైస్తవ ఆలయమిది. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో విచారణ గురువుగా పనిచేసిన మొదటి సైమన్ స్వామి ఈ దేవాలయం నిర్మాణానికి నడుంకట్టగా గుంటురు క్రైస్తవ పీఠాధిపతి బాలసౌరి అన్ని విధాలా సహకరించారు. 1976 ఫిబ్రవరి 10న శంకుస్థాపన అనంతరం సంభవించిన వరదలు, కరువు కాటకాల వల్ల మందిర నిర్మాణం ఆగింది. తరువాత సైమన్ స్వామి రెంటచింతల అడవి సంపద నుంచి ధన సహాయం పొంది నిర్మాణం పూర్తి చేశారు. అనంతరం అనేక నిర్మాణాలనూ క్రైస్తవ పద్ధతుల్లో పూర్తి చేశారు. ఉత్సవాల ప్రారంభం రోజైన గురువారం ఉదయం 5.30 గంటలకు దివ్య బలి పూజతో ఉత్సవాలు మొదలవుతాయి. అనేక సాంస్కృతిక ప్రదర్శనలుంటాయి. ఈ ఉత్సవాలకు దేశం నలుమూలల నుండి సుమారు 2 లక్షల మంది వస్తారని అంచనా. ఇందుకు తగ్గట్లు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. సందర్శకులకు అసౌకర్యం తలెత్తకుండా తాగునీరు, మెడికల్ సదుపాయం, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేశామని సాగరమాత విచారణ గురువు జోసెఫ్ బాల సాగర్ చెప్పారు.

కొండకు ఇలా వచ్చి వెళ్లండి..

- రూట్ మ్యాప్, పార్కింగ్ ప్రదేశాల వివరాలను వెల్లడించిన పల్నాడు జిల్లా ఎస్పీ
- పార్కింగ్ ప్రదేశాల సమాచారం కోసం ప్రత్యేక యాప్ రూపకల్పన
- సాయంత్రం నాలుగు గంటల తర్వాత ప్రభలను అనుమతించబోమని స్పష్టం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా సందర్శకుల సౌకర్యార్థం పోలీస్ వారి ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర పండుగ హోదా కలిగిన కోటప్పకొండ తిరునాళ్లకు ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా సందర్శకులు లక్షల సంఖ్యలో వస్తారని, ఇందుకు తగ్గట్టుగా పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని అన్నారు. సందర్శకులు నరసరావుపేట, చిలకలూరిపేట, సంతమాగులూరు వైపు నుండి కోటప్పకొండకు వచ్చే మార్గాల గురించి పార్కింగ్ స్థలాల గురించి పోలీసు శాఖ సూచనలను పాటించాలన్నారు.

నరసరావుపేట నుండి కోటప్పకొండకు వచ్చే విఐపి టిక్కెట్ కలిగిన వారు వారి వాహనాల్లో ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం మీదుగా పార్కింగ్ ప్రదేశానికి చేరుకుని, క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. తిరుగు ప్రయాణంలో పార్కింగ్ వెనుక వైపు ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు నుండి కొండకావూరు మీదుగా పమిడిమర్రు రోడ్డును జెఎన్‌టియు కళాశాల మీదుగా కాకాని రోడ్ మీదుగా వెళ్లాలనానరు. సంతమాగులూరు నుండి వచ్చేవారు లక్ష్మీపురం కాల్వ రోడ్డును ఉపయోగించి మిన్నెకల్లు, గురిజేపల్లి మీదుగా యుటి జంక్షన్ వద్ద శారద ఫార్మసి కళాశాల వద్ద వాహనాలు పార్కింగ్ చేసుకోవాలన్నారు. మిన్నేకల్లు నుండి కోటప్పకొండ వైపు వాహనాలు అనుమతించబోమని చెప్పారు.



సంతమాగులూరు నుండి వచ్చేవారు తిరుగు ప్రయాణంలో గురుజేపల్లి మీదుగా సంతమాగులూరు చేరుకోవాలన్నారు. చిలకలూరిపేట నుండి వచ్చేవారు పురుషోత్తపట్నం, యడవల్లి, యుటి జంక్షన్ చేరి శారద ఫార్మసి వద్ద ఏర్పాటు చేసి పార్కింగ్ ప్రదేశాలను ఉపయోగించుకోవాలన్నారు. చిలకలూరిపేట వైపు నుండి వచ్చే విఐపి టిక్కెట్లు కలిగిన వారు పురుషోత్తపట్నం, యడవల్లి మీదుగా యుటి జంక్షన్ చేరి ఎడమవైపు తిరిగి క్రషర్ రోడ్‌ను ఉపయోగించి విఐపి పార్కింగ్‌లో వాహనాన్ని ఉంచి, విఐపి బస్‌లలోనే కొండపైకి చేరుకోవాలన్నారు. తిరుగు ప్రయాణంలో క్రషర్ రోడ్డు మీదుగా యుటి జంక్షన్‌ను చేరి యక్కలవారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా చెరువురోడ్డు గుండా చిలకలూరిపేట వెళ్లేలా ఏర్పాట్లు చేశామన్నారు. చిలకలూరిపేట నుండి వెళ్లే ప్రభలు పురుషోత్తపట్నం, యడవల్లి మీదుగా యుటి జంక్షన్ చేరి నిధిదారి గుండా ప్రభల స్టాండుకు చేరుకోవాలన్నారు. చిలకలూరిపేట నుండి వచ్చే ట్రాక్టర్లు పురుషోత్తపట్నం, యడవల్లి, అట్టల ఫ్యాక్టరీ రోడ్ మీదుగా యక్కలవారిపాలెం మీదుగా ప్రభల స్టాండ్‌కు చేరాలన్నారు.

చిలకలూరిపేట వైపు తిరిగి వెళ్లే వారు శారద ఫార్మసీ దగ్గరలో పార్కింగ్ నుండి బస్సులు, కార్లు యుటి జంక్షన్ చేరి యక్కలవారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా గోవిందాపురం, కోమటినేనివారిపాలెం మీదుగా నరసరావుపేట-చిలకలూరిపేట రోడ్డుకు చేరి చిలకలూరిపేట వెళ్లాలన్నారు. గంగన్నపాలెం, కోమటనేనివారిపాలెం నుండి వచ్చేవారు గోవిందాపురం, కమ్మవారిపాలెం మీదుగా మద్దిరాల చేరి యడవల్లి, యుటి జంక్షన్ మీదుగా అవిశాయపాలెం, కేసానుపల్లి మీదుగా కోటప్పకొండకు వచ్చేవారు ఎస్.ఆర్.కె.టికి చేరి, యలమంద గ్రామం మీదుగా కోటప్పకొండ వెళ్లాల్సి ఉంటుందన్నారు. యలమంద, గురువాయపాలెం వైపు నుండి వచ్చేవారు బాతింగ్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఐరన్ బ్రిడ్జ్‌ను చేరి, యాదవ సత్రంనకు వెనుక గల పార్కింగ్ ప్రదేశంలో వాహనాలను పార్కు చేసుకోవాలన్నారు. రెడ్ల సత్రం, యాదవ సత్రాల వైపు నుండి నరసరావుపేటకి వెళ్లే వాహనాలు, చిలకలూరిపేట మేజర్ కెనాల్ మీద ఏర్పాటు చేసిన రూట్‌లో మాత్రమే వెళ్లి ఎఎం రెడ్డి కళాశాల వద్ద రోడ్డు మార్గంలో వెళ్లాలని సూచించారు. గురవాయపాలెం, యల్లమంద మీదుగా నరసరావుపేట వైపుకు వెళ్లుటకు

వాహనాలను అనుమతించబోమని తెలిపారు.

నరసరావుపేట పట్టణం నుండి కోటప్పకొండకు వచ్చే ప్రభలు ఉదయం 10 గంటలకు బయలదేరి యల్లమంద, గురవాయపాలెం గ్రామాల మీదుగా సాయంత్రం 4 గంటలకు ప్రభల నిధి వద్దకు చేరుకోవాలని నిర్దేశించిన సమయం తరువాత అనుమతించబోమని స్పష్టం చేశారు. కొండపైకి నడిచి వెళ్లేవారు మెట్ల దారిలో మాత్రమే నడచి వెళ్లాలని, ఘాట్ రోడ్‌లో కాలి నడకకు అనుమతుల్లేవని చెప్పారు. వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన కోటప్పకొండ పార్కింగ్ యాప్ ద్వారా మరింత సమాచారం తెలుసుకోవాలని సూచించారు. యాప్‌లో కనిపిస్తున్న బైక్, ఆటో, కార్, ట్రాక్టర్ గుర్తుల ద్వారా దగ్గరలో ఉన్న పార్కింగ్ స్థలాలను సూచిస్తుందని, వాటిల్లో మీకు అందుబాటులో ఉన్న పార్కింగు ప్రదేశాన్ని ఎంచుకుని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ వివరించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దని కోరారు. పిల్లలు గానీ, పెద్దలుగానీ తప్పిపోతే కంట్రోల్ రూమ్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
గురువారం 7 మార్చి 2024

మిచౌంగ్ తుపాను బాధితులకు పరిహారం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో గత డిసెంబర్‌లో సంభవించిన మిచౌంగ్ తుపాను కారణంగా వరి, మిరప, మొక్కజొన్న పంటలను నష్టపోయిన 52,863 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద రూ.61.73 కోట్లు పరిహారాన్ని సిఎం జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుండి జగన్ మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ జమ చేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ ఛైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా , జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎన్.శివరామకృష్ణతో కలసి వీక్షించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుఫాను కారణంగా జిల్లాలో వరి, మిరప, మొక్కజొన్న పంటలకు నష్టం జరిగిందని, వారికి పరిహారం ఇచ్చినట్లు చెప్పారు. ఇంతే కాకుండా పంట కోసిన తర్వాత వర్షానికి తడిసిన 24,327 క్వింటాళ్ళ మొక్కజొన్న , జొన్న నష్టానికి సంబంధించి 474 మంది రైతులకు రూ.1.20కోట్లు ఆర్థిక సాయం అందించిందన్నారు. అనంతరం రైతులకు మెగా చెక్కు అందచేశారు. కార్యక్రమంలో స్టేట్ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమలారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు , దుగ్గిరాల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆళ్ళ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెగా చెక్కు అందచేస్తున్న కలెక్టర్, తదితరులు

మాట్లాడుతున్న నేషనల్ గ్రీన్‌కోర్ మానిటరింగ్ ఆఫీసర్ ప్రభ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర మానిటరింగ్ అధికారి జి.ప్రభ బుధవారం నగరంలోని స్టెమ్, లయోల, వెంకటేశ్వర బాలకుటీర్, పాటిబండ్ల సీతారామయ్య, లిటిల్ ఫ్లవర్స్, కె.ఎల్.పి, సెయింట్ ఆన్స్ తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అవగాహన కల్పించారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యావరణ విద్య కార్యక్రమం (ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం) అమలు చేయడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు తీసుకోవలసిన చర్యలపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వాతావరణంలో వస్తున్న విపరీతమైన మార్పుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వారిని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాముల్ని చేయటం అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వెంకటేశ్వరరావు, జ్యోతికిరణ్, నాగేంద్రమ్మ, గ్రీన్‌కోర్ జిల్లా సమన్వయకర్త షేక్.గౌసుల్‌మీరా, గ్రీన్ టీచర్ ధనయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్యనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

11న ఒక్కరోజు సమ్మెకు తీర్మానం

ప్రజాశక్తి - ఫిరంగిపురం రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, లేనిచో పోరాటానికి దిగాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ అన్నారు. బుధవారం సిహెచ్ రామారావు అధ్యక్షతన ఫిరంగిపురం మండలం గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. గ్రామాలలో నిత్యం పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి నెల నెల జీతాలు ఇచ్చేందుకు కూడా అధికారులు తగిన శ్రద్ధ చూపటం లేదని మండలంలోని వివిధ పంచాయతీలలో మూడు నుంచి తొమ్మిది నెలల వరకు జీతాల బకాయిలు ఉన్నాయన్నారు. జీతాలు సకాలంలో రాక కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని ప్రభుత్వము, అధికారులు వీరి బాధల గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. మండలంలో పంచాయతీ కార్మికుల బకాయి జీతాల చెల్లింపు కోసం ప్రతిసారి పోరాటానికి దిగాల్సి వస్తుందని ఇంతటి దయనీయమైన పరిస్థితి మరి ఎక్కడా లేదన్నారు. చాలా గ్రామపంచాయతీల్లో కనీసం యూనిఫారం, గ్లౌజులు లాంటి సౌకర్యాలు ఏళ్ల తరబడి ఇవ్వడం లేదని అన్నారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కె మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీ కార్మికుల హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసింది లేదు. సమాన పనికి సమాన వేతనం లేదు. కనీస వేతనం కూడా అమలు చేయడం లేదు. గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్న వారికి రూ.6000 మించి ఇవ్వడం లేదన్నారు. అది కూడా అనేక నెలలపాటు పెండింగ్లో ఉండి కార్మికులు తమంతట తామే మానుకునేలా చేస్తున్నారని విమర్శించారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం మండల వ్యాప్త పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు డి.అచ్చయ్య, మీనాకరరావు, కే సాగర్, యారసాని వెంకట్రావు, జోజప్ప, మల్లేశ్వరి, దావీదు తదితరులు పాల్గొన్నారు. మార్చి 11వ తేదీ సోమవారం మండలంలోని గ్రామపంచాయతీ వర్కర్లందరూ ఒకరోజు సమ్మె చేసి ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టాలని తీర్మానించడం జరిగింది.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పద్మావతి

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

- గుంటూరు ఎంపిపి ఇంటూరి పద్మావతి

ప్రజాశక్తి-గుంటూరు:రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్ని గుంటూరు మండల పరిషత్ ఎంపిపి ఇంటూరి పద్మావతి అన్నారు. బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో నీటి వనరుల్ని పరిశీలించి, వేసవిలో నీటి సమస్య రాకుండా ఇప్పటి నుండే చర్యలు చేపట్టాలని, మంజూరైన అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపిడిఒ ఎస్.ఆదినారాయ ణరావు మాట్లాడుతూ త్వరలో ఎన్నికల షెడ్యూల్ వస్తుందని, ఆరోజు నుండే అమలులోకి వచ్చే ఎన్నికల నియమావళి అమ లుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. 8వ తేదీ నుండి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్దిని వివరిస్తూ రూపొందించిన 'గడప గడపకు సంక్షేమ పథకాలు' కరపత్రం పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. నిధుల సమస్య లేదని, బిల్లులు కూడా ఆలస్యం చేయట్లేదని, కావున పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రారంభం కాని పనులు ఎన్నికల కోడ్ వచ్చేలోగా ప్రారంభించాలన్నారు. వివిధ గ్రామాల్లో బోర్లు, మురుగు కాల్వలు, సిసి, తారు రోడ్ల నిర్మాణానికి ప్రతి పాదనలు ఆమోదించారు. సమావేశంలో గుంటూరు పశ్చిమ మండల తహశీల్దారు రవీంద్రారెడ్డి, ఏఒ శోభారాణి, ఇఒఆర్‌డి కె.శ్రీనివాసరావు, వివిధ శాఖల మండలాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భువనేశ్వరి

మహిళల్ని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

అవని నుంచి ఆకాశం వరకు ప్రతి అడుగులోనూ తనదైన ముద్ర వేసుకున్న మహిళలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా ఛైర్మన్ కె.సంగీతరావు అన్నారు. ఏపీ జేఏసీ అమరావతి, ఏపీ రెవెన్యూ అసోసియేషన్ గుంటూరు జిల్లా శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఏపీ రెవెన్యూ అసోసియేషన్ భవనంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏపీ జేఏసీ అమరావతి జిల్లా మహిళా విభాగం ఛైర్పర్సన్ భువనేశ్వరి, జనరల్ సెక్రటరీ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళల పాత్ర అనిర్వచనీయమని అన్నారు. వేకువతో పోటీ పడుతూ, ఇంటిని సరిదిద్దుతూ, ఆఫీసులో తన బాధ్యతలను నిర్వర్తిస్తూ అన్నింటా తానై నడిపించే మహిళలను అందరూ గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్‌లో మొదటి ర్యాంకు సాధించిన ఎల్. దివ్యను, 100 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 400 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించిన బి. శిరీషను ఈ సందర్భంగా నగదు పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో ఎపి జెఎసి జిల్లా సెక్రెటరీ జనరల్ కిరణ్‌కుమార్, సభ్యులు పార్వతి, వసుధ, కనక దుర్గ, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ విద్యార్థులను అభినందిస్తున్న సెక్రెటరీ తదితరులు

నూతన ఆవిష్కరణల్లో ఆర్‌విఆర్ విద్యార్థులకు బహుమతి

ప్రజాశక్తి-గుంటూరు : సమాజ శ్రేయస్సుకు దోహపదే నూతన ఆవిష్కరణలలో తమ కళాశాల విద్యార్థుల ప్రతిభకు పురస్కారం లభించటం గర్వకారణమని ఆర్‌వి ఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో 'కురుక్షేత్ర-2024' నిర్వహించి పోటీల్లో ఆర్‌విఆర్ ఐటి విభాగంలో 3వ సంవత్సరం చదువుతున్న జి.ధరణి విష్ణు, బి.త్రినాథ్, బి.శ్రీనివాసులు, వినూత్న, 2వ సంత్సరం చదువుతున్న శ్రీవైష్ణవి, డైటా సైన్స్ విభాగంలో 3వ సంత్సరం చదువుతున్న కెవిఎన్. సాయికళ్యాణి, ఐటి విభాగం 3వ సంవత్సరం విద్యార్థి వి.శ్రీవల్లితో కూడిన జట్టు తయారు చేసిన 'కృత్రిమ చేయి' అవయం నూతన ఆవిష్కరణకు తృతీయ స్థానం లభించింది. ఆయా విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ బుధవారం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో నిత్యావసర సరుకులు అందచేస్తున్న ఎల్ఐసి మహిళా ఉద్యోగులు

మహిళల భాగస్వామ్యంతోనే సుస్థిర ప్రగతి

ప్రజాశక్తి-గుంటూరు : మహిళల భాగస్వామ్యం, వారి చురుకైన పాత్ర వల్లనే అన్ని రంగాల్లో సుస్థిర అభివద్ధి సాధ్యమవుతుందని ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ, మచిలీపట్నం డివిజన్ కన్వీనర్ సి.హెచ్.మధుబాల అన్నారు.బుధవారం స్థానిక అరండల్ పేట ఎల్ఐసి కార్యాలయంలో మహిళా ఉద్యోగుల సదస్సు జరిగింది. స్థానిక మహిళా అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి ఎన్. సువర్చలాదేవి అధ్యక్షత వహించారు. సదస్సులో మధు బాల మాట్లాడుతూ దేశంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గాయని, ఆ ప్రభావం మహిళల జీవన భద్రతపై కూడా పడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షల సంఖ్య లో ఖాళీలు ఉన్నాయన్నారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించినప్పటికీ, వాటిని తక్షణమే అమలు చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ డి.విజయలక్ష్మి, టి.అనసూయారాణి, పి. శ్రీదేవి, ఎమ్.ఎస్. ఎల్.వి.భార్గవి, జి.దీప్తి కిరణ్మయి, సి.జ్యోత్స్న నాయుడు తదితరులు పాల్గొన్నారు. తొలుత నెహ్రూనగర్‌లోని వద్ధ మహిళల అనాధాశ్రమంలో నిత్యావసర సరుకులు అందజేశారు.

కృత్రిమ పానీయాలతో దంతక్షయం

జెకెసి కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

జెకెసి కాలేజి ఎన్ఎస్ఎస్ విభాగం-2 వారు స్పెషల్ క్యాంప్‌లో భాగంగా బుధవారం హ్యాపీ డెంటల్ వారి సహకారంతో అడవి తక్కెళ్లపాడు గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఐ.నాగేశ్వరావు హాజరై నేటి ఆధునిక జీవనంలో మనం తీసుకునే కత్రిమ చల్లని పానీయాల వలన, మసాలా ఎక్కువగా ఉన్నటువంటి ఆహారం తీసుకోవడం వలన త్వరగా దంతాలు బలహీనమవుతాయని చెప్పారు. అలా రాకుండా దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొబ్బరినీళ్లు, మజ్జిగ వంటి సహజ పానీయాలు తీసుకోవటం మంచిదన్నారు. ఉదయం, సాయంత్రం దంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. హ్యాపీ డెంటల్ వైద్య శాల నుండి వచ్చిన డాక్టర్ శ్వేత మాట్లాడుతూ మన నేత్రాలకు కనురెప్పలు ఎలాగైతే రక్షణగా ఉన్నాయో దంతాలకూ చిగుళ్ళు రక్షణ గా ఉంటాయని, అటువంటి చిగుళ్ళు మనం తింటున్న కల్తీ ఆహారం, కత్రిమ చల్లని పానీయాలవలన బలహీనమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ వైద్య శిబిరంలో 126 మందికి దంత పరీక్షలు నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధికారి డి.రాహుల్ తెలిపారు. కార్యక్రమంలో ప్రొపెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ పబ్లిక్ స్కూల్ ఏఒ యల్ఎస్.భారవి, ప్రిన్సిపాల్.యన్.తాండవ కష్ణ, హ్యాపీ డెంటల్ వైద్య సిబ్బంది చైతన్య, రాణి, కళ్యాణ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

5897 మంది రైతులకు రూ 4.80 కోట్లు లబ్ధి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వాటిల్లిన మిచాంగ్ తుఫాను నేపథ్యంలో దెబ్బ తిన్న వాణిజ్య, అపరాల, ఉద్యాన పంట లకు నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి బుధవారం మీట నొక్కి రైతుల ఖాతాలకు జమ చేశారు. ఈ కార్య క్రమాన్ని నరసరావుపేటలోని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి లబ్ధిదారులతో కలిసి వీక్షించారు. పల్నాడు జిల్లాలో ఖరీఫ్ లో రైతులు సాగు చేసిన పంటలలో 3315.54 హెక్టార్లలో నష్ట పోయిన 5897 మంది రైతుల ఖాతాలకు రూ 4.80 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాకు లబ్ది చేకూరిన నిధులకు సంబంధించిన మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఖాతాలకు జమ చేసిన నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయశాఖాధికారి ఐ.మురళి మాట్లా డుతూ, మిచాంగ్ తుఫాన్ వలన పంట నష్టపోయిన రైతుల వివరాలు నిష్పక్షపాతంగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదించినాట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం ఏ.డి.ఏ. సి.హెచ్. రవికుమార్, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి. మస్తానమ్మ, రైతులు పాల్గొన్నారు.


మెగా చెక్ ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

నిర్మల ఉన్నత పాఠశాలలో ఫైర్ మాక్ డ్రిల్

ప్రజాశక్తి-వినుకొండ

మండలం నిర్మల ఉన్నత పాఠశాల లో ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఫైర్ మాక్ డ్రిల్ ను నిర్వహించారు. కార్యక్రమంలో అత్యాధునిక ఫైర్ సేఫ్టీ పరికరాలతో పాటు నూతన అగ్ని మాపక యంత్రాలను ప్రదర్శించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు విద్యార్థులు స్పందించాల్సిన తీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఫైర్ యాక్సిడెంట్ జరిగితే అగ్నిమాపక దళం ఎలా సహాయ చర్యలు చేపడుతుందో పది మంది సిబ్బంది మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. కార్యక్రమంలో డివిజినల్ ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు , నిర్మల హైస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ రాణి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ పై టీడీపీ,జనసేన నేతల హర్షం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

'జయహో బీసీ' సభలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ పై విజయపురిసౌత్ లో ఆ పార్టీల నేతలు హర్షం వ్యక్తం చేశారు.బుధవారం విజయపురి సౌత్ లోని అంబేద్కర్ సెంటర్ లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 50 ఏళ్లకే పింఛను హర్షణీయం అన్నారు. కార్యక్రమంలోమాచర్ల మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు చెల్లూరి అప్పలరాజు,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాంబశివరావు, బొల్లా వెంకటేశ్వర్లు,ఆడెపు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల

తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు బిసి గర్జన సభలో బిసిలు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రకటించిన పథకాలు ఎంతో మేలు చేస్తాయని దేశంపార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, జనసేన సీనియర్ నాయకులు నక్షత్రపు ప్రసాద్‌లు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్య క్రమంలో నాయకులు బత్తుల రమణ, మున్నా రాం బాబు, లాలాక్రిష్ణ, మోదిన్, మంజుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సత్తెనపల్లి కోచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తున్న కన్నా నాగరాజు

కోచింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పేద విద్యార్థులకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయటం అభినందనీయం కోచింగ్ సెంటర్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు అన్నారు సత్తెనపల్లి పట్టణంలోని 12వ వార్డులోమామిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్ ను గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు బుధ వారం ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాక కార్యదర్శి యెలినేడి రామస్వామి పాల్గొన్నారు.

నూతన సబ్ స్టేషన్లతో అంతరాయం లేని వ్యవసాయ విద్యుత్

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతాంగం అధిక సంఖ్యలో ఉంటారని, వారికి అంతరాయం లేని విద్యుత్‌ను అందించేందుకు నూతన సబ్‌స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు.మండల పరిధిలోని చింతలతండా-నాగులవరం మధ్యలో రూ.3 కోట్లు వ్యయం చేసి నిర్మించేందుకు 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంత వ్యయం చేసేందుకుకైనా సిద్దంగా ఉందన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. రైతాంగానికి ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో సబ్‌స్టేషన్స్ నిర్మాణాలు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మల్లుస్వామి, ఎంపిపి బూడిద మంగమ్మ, నాయకులు బూడిద శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ బాల, ఇఇ శ్రీనివాసరెడ్డి(కనస్ట్రక్షన్), ఇఇ హరి బాబు, డిఇ రామయ్య, ఎఇ రాంబాబు పాల్గొన్నారు.

చింతలతండా-నాగులవరం మధ్యలో విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి

రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేటలో మహిళలకు రిజిస్ట్రేషన్ పట్టాలు

ప్రజాశక్తి-అచ్చంపేట

మహిళా సాధికారత కోసం సీఎం జగన్ ఎంతో కృషి చేస్తున్నారని పెమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండల పరిధిలోని మహిళలకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు బుధవారం అందజేశారు. మండల పరిధిలో మొత్తం 2400 మంది మహిళలకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లస్థలాలతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు కూడా ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి తుమ్మ విజయ ప్రతాపరెడ్డి, ఎంపీపీ బి.రజిని, కృష్ణా నాయక్, నెల్లూరు చంద్రబాబు, చిలక చంద్రయ్య, సర్పంచ్ షేక్ జానీ, రంగయ్య మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-అచ్చంపేట

స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో మహిళా దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్టియు మండల అధ్యక్షుడు గంగయ్య అధ్యక్షతన వేడుకలు జరిగాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తారని రాష్ట్ర కార్యదర్శి అనిల్ అన్నారు ఈ సందర్భంగా అచ్చంపేట మండలంలో పనిచేస్తున్న తిరుపతమ్మ ,ఎన్ శివ కుమారి, ఎం ప్రసన్న, సిహెచ్ సునీత ఎం లక్ష్మి ,లక్ష్మి ,శాంతిలక్ష్మి ,మాధవి ,రమాదేవి, పున్నమ్మ, అంజమ్మ దేవి 12 మంది టీచర్స్ ను శాలువాలతో పూలమాలతో సత్కరించారు కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్వి రామిరెడ్డి యు చంద్రశేఖర్ డి. పెదబాబు ఏం రాఘవరావు సార్ కృష్ణారెడ్డి,మండు సునీత తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ మురళీ కృష్ణ

నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ : రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గ కుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వ ర్తించాలని సత్తెనపల్లి ఆర్డీఓ వి.మురళీకృష్ణ బిఎల్‌ఓలకు సూచించారు. సత్తెనపల్లి ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నియోజకవర్గ స్థాయి బిఎల్‌ఓలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మురళీ కృష్ణ మాట్లాడుతూ మార్చి 10వ తేదీ తరువాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత గ్రామాల్లో రాజ కీయ పార్టీల నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించాలని అన్నారు.ప్రతి పోలింగ్ బూత్ పరి ధిలో 80 సంత్సరాలు దాటిన ఓటర్ల ను గుర్తించి వారికి పోస్టల్ బ్యాలెట్ లో పోస్టల్ బ్యాలెట్ ఇస్తామని చెప్పారు. బిల్‌ఓలు ఇంటింటికి తిరిగి వారిని గుర్తించాలని ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు కోసం వచ్చిన దరఖాస్తులను విచారణ చేసి కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ ఉషా, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - నరసరావుపేట

ఎస్.దివ్య శ్రీ

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ 5వ సెమిస్టరు ఫలితాలలో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్.దివ్య శ్రీ 800 మార్కులకు గాను 775 (96.88%) మార్కులతో టౌన్ ఫస్ట్ తో విజయకేతనం ఎగరవేశారు, అన్ని గ్రూపులలో మంచి ఫలితాలను సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. అధ్యాపకుల కృషి విద్యార్థులు పట్టుదల వల్ల తమ కళాశాల అన్ని సబ్జెక్ట్ లో 90 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, అభినందించారు.

తిరునాళ్లకు ప్రభ సిద్ధం

ప్రజాశక్తి-నాదెండ్ల

మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లకు వెళ్లేందుకు మండలంలోని అమీన్ సాయపాలెం ప్రభ సిద్ధం చేశారు. మండలంలోని గురువారం ఉదయం బయలుదేరి అమీన్ సాయి పాలెం గంగన్న పాలెం కమ్మూరు పాలెం గ్రామాల మీదుగా శుక్రవారం అక్కడికి చేరుకుంటుందని గుర్రం నాగపూర చంద్రరావు తెలిపారు.

విద్యాసంస్థల ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: నరసరావుపేట మండల పరిధిలోని ఏ.ఎం. రెడ్డి మెమోరియల్ విద్యాసంస్థల ప్రెసిడెంట్ గున్నం చంద్రశేఖర్ రెడ్డి (77) కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధ వారం మృతి చెందినట్లు ఎఎంరెడ్డి మెమోరి యల్ కళాశాల కార్యదర్శి ఎ.శాంతి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట లోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. చంద్రశేఖర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గురువారం ప్రకాష్ నగర్‌లోని ఆయన నివాసం నుండి అంతిమయాత్ర నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పనిచేయని అధికారులపై చర్యలు

ఓటరు క్లైయిమ్స్‌పై సమీక్షా సమావేశంలో కమిషనర్‌కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాపై అందే క్లైయిమ్‌లు పెండింగ్ ఉండడానికి వీలులేదని, ఎప్పటికప్పుడు పరిష్కారం చేయని బిఎల్‌ఓలు, సూపర్వైజరీ అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి తెలిపారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాపై అందిన ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంపై ఏఈఆర్‌ఓలు, సూపరిండెంట్లతో బుధవారం కమిషనర్ చాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజికవర్గాల్లో ఓటర్ల జాబితాపై అందే ఆర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, బిఎల్‌ఓల వారిగా గడువు అనంతరం పెండింగ్ ఉన్నవారి వివరాలతో నివేదిక ఇవ్వాలన్నారు. సూపర్వైజరీ అధికారులు ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇతర నియోజకవర్గాల అర్జీలు ఆన్ లైన్ ద్వారా అందితే సంబంధిత నియోజకవర్గ అధికారులతో సమన్వయం చేసుకొని ఆర్జీల పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు సిహెచ్.శ్రీనివాస్, వెంకట లక్ష్మీ, ప్రదీప్ కుమార్, శ్రీనివాస్, నిరంజన్ పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన వేగవంతం

గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన వేగంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రెండు నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై ఇంజినీరింగ్ అధికారులతో బుధవారం కమిషనర్ చాంబర్ లో సమీక్షా సమావేశం జరిగింది. సూపర్వైజరి అధికారులు, ఏఈల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఇప్పటి వరకు చేపట్టిన మౌలిక వసతులపై సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో వద్ధులకు, వికలాంగులకు, వీలుగా ర్యాంపులు, విద్యుత్, తాగునీటి సరఫరా, మరుగు దొడ్లు వంటి కనీస వసతులను ఎక్కడ కల్పించాలో ఇప్పటికే గుర్తించామని, వాటి ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, మరుగుదొడ్లకు ఏమైనా మరమ్మతులు చేపట్టాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసేలా చూడాలన్నారు. సమావేశంలో ఏఈఆర్‌ఓ వెంకట లక్ష్మీ, ఈఈలు కోటేశ్వరరావు, కొండారెడ్డి, ఏసిపి అజయ్ కుమార్, డిఈఈ రాము, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

18న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్లీనరీ

ప్రజాశక్తి-గుంటూరు

బిసిల భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఈనెల 18న అన్ని జిల్లాల జిల్లాల ముఖ్య నాయకులతో గుంటూరులో ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. ఈ ప్లీనరీకి జాతీయ అధ్యక్షులు జె.శ్రీనివాసరావు హాజరవుతారన్నారు. బుధవారం చుట్టుగుంటలోని సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవి పొందే వరకూ బిసిల అభ్యున్నతే లక్ష్యమనే నేతలు, పదవులు పొందాక ఆయా పార్టీలకే కొమ్ము కాస్తున్నారని, పదవులు పోతే మళ్లీ బిసిలు గుర్తుకు రావటం పరిపాటిగా మారిందన్నారు. అగ్రకులాల, అదికార పార్టీల చెప్పు చేతల్లో ఉంటూ బిస ఉద్యమాలను నీరుగార్చుతున్నారన్నారు. బిసి రాజకీయ ప్రతినిధులు ఎప్పుడూ ఏదో ఒక పార్టీకి కింద పనిచేయటం కాకుండా రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు. బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ ఇప్పుడు ఎన్నికల్లో పోటీ పడుతున్న వారంతా కార్పొరేట్ శక్తులేనని, ప్రజా ఉద్యమాల నుండి వచ్చిన వారు ఒక్కరూ లేరన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాలు బిసిలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఇప్పుడు మళ్లీ కొత్త హామీలు ఇస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో బిసిలు ఐక్యంగా రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా అంశాలపై ప్లీనరీలో చర్చించి, కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.నాగమల్లేశ్వరరావు, నాయకులు రామకృష్ణ, కె.హనుమంతరావు, నాగుల్‌మీరా, నాయక్ పాల్గొన్నారు.

అన్ని రాజకీయ పార్టీలూ సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి - మంగళగిరి :రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు మాలలతో సమానంగా మాదిగలకు సీట్లు ఇవ్వడంతో పాటు వారి గెలుపు కోసం కషి చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. మంగళగిరి ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ ముసుగులో నేడు మాదిగ జాతిని మనువాద, మతతత్వ బిజెపి పార్టీలకు తాకట్టు పెట్టేందుకు ఒక నాయకుడు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టేందుకు మాదిగలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేపట్టాలని కోరారు. ఎస్సీ వర్గికరణ సుప్రీంకోర్టులో ఉన్నందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయవాదులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలకు కేటాయించిన సీట్లను గెలిపించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగల శక్తి పేరుతో త్వరలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో చర్చించి పై తీర్మాలను ఆమోదించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు మల్లవరపు నాగయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పాఠ్యప్రణాళిక అవసరం

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో ఫార్మశీ విద్య స్థాపించటంలో చేసిన కృషికి గుర్తుగా ప్రొఫెసర్ మహదేవ్‌లాల్ ష్రాఫ్ జన్మదినాన్ని పురస్కరించుకొని లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో 'లివరేజింగ్ సినర్జియం' ఇండస్ట్రీ-అకడమియా పార్టనర్ షిప్ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ' అనే థీమ్‌పై ఫార్మా అన్వేషన్-2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసి రిజిస్ట్రార్ డాక్టర్ విలియం కేరీ, చెన్నైలోని సిఎల్ బైడ్‌మేత్ ఫార్మసీ కాలేజి ప్రొఫెసర్ గురుప్రసాద్ మెహంత, స్పార్క్ బయోటెక్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.పాండురంగారావు, బెంగుళూరు భువిక హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహర్ష, వివిధ కాలేజిల ప్రిన్సిపాల్స్, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మన్నవ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలో ఫార్మశీ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచానికి ఔషధాలు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకుందని చెప్పారు. విద్యార్థి దశ నుండే నాణ్యమైన ఫార్మశీ విద్యను అందించటం, వృత్తి నైపుణ్యాలను అలవర్చుకోవటం ద్వారా ఫార్మశీ రంగాన్ని దేశంలో మరింత ముందుకు తీసుకెళ్లొచ్చన్నారు. ప్రొఫెసర్ మెహంతా మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలతో కొత్త ఔషదాల అభివృద్ధి, ఉత్పత్తికి నెలవైన ఫార్మా రంగంలో అవకాశాలకు కొదవ లేదన్నారు. ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీకి అను గుణంగా ప్రస్తుత పాఠ్యాంశాల పునర్నిర్మాణం, ఏకరూప విద్య, శిక్షణ, ఉపాధి అవకాశాలు తదనుగుణంగా ప్రత్యేక సర్టిఫికేషన్ కోర్సుల చేరిక ఫార్మా అన్వేషన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. అతి థులను చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి. ఆంజనేయులు, ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు సత్కరించారు.

హిందూ ఫార్మసీలో ఎంఎల్ ష్రాఫ్ జన్మదిన వేడుకలు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం, ప్రొఫెసర్ మహేదేవలాల్ ష్రాప్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పాలకమండలి చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ దేశంలో ప్రధమంగా బనారస్ హిందూ యూనివర్సిటీలో అప్పటి వీసీ ప్రొఫెసర్ మదన్ మోహన్ మాళవీయ పర్యవేక్షణలో బిఎస్‌సి ఫార్మసీ/పీజీ ఫార్మసీ కోర్సులు, తర్వాత బెంగాల్లోని జాదవ్‌పూర్ యూనివర్సిటీలో, రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీలో ఫార్మసీ కోర్సులు ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, కెఎల్ యూనివర్సిటీ ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ గుంటుపల్లి చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

చలపతి ఇంజినీరింగ్‌లో ఐసిఇటిసిఎస్‌ఈ సమావేశం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక లాంలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ సమావేశం ఐసిఇటిసిఎస్‌ఈ-2024 బుధవారం ప్రారంభమైంది. ఈ సమావేశానికి అమెజాన్ మెరెన్‌డీల్, కాలిఫోర్నియా సేల్స్‌ఫోర్స్ అడ్మినిస్ట్రేటర్ ఎ.అన్విత, కెఎల్‌యు సిఎస్‌ఈ ఆచార్యులు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మొదటి రోజు వివిధ కళాశాలల నుండి వచ్చిన ప్రతులను వర్చువల్ గూగుల్‌మీట్ ద్వారా పరిశీలించి వాటిలో ముఖ్యమైన పరిశోధనా వ్యాసాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ తరగతి గదిలో పాఠ్యాంశాలతోపాటు విద్యార్థులు ప్రాక్టికల్స్, నూతన ప్రాజెక్టుల రూపకల్పనలో భాగస్వామ్యం కావాలని, కంప్యూటర్ రంగంలో మార్పులు, నూతన ఆవిష్కరణలను విద్యార్థులు గమనించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్, సిఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్ ఎ.బాలాజీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.తిరుపతినాయుడు పాల్గొన్నారు.

ఇప్పటంలో అనారోగ్యంతో గ్రామస్తులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఇప్పటంలో అనారోగ్యంతో వృద్దులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏ డాక్టర్ వద్దకు వెళ్లిన వైద్య పరీక్షలు చేసి, మీకు ఏమీ లేదని డాక్టర్లు నిర్ధారణ చేస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో గత 20 రోజులకు పైబడి ప్రజలు అనారోగ్యానికి గురై పలు ఇబ్బందులు పడుతున్నారు. తమకు ఏ జబ్బు లేకుండా ఈ పరిస్థితి ఏంటని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సుమారు 180 నుండి 200 మంది బాధితులు వివిధ రకాల నొప్పులతో, వైరల్ జ్వరాలతో ఇంటికే పరిమితమ య్యారని, విషయం తెలుసుకున్న సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి బుధవారం గ్రామంలోని పలువురు బాధితులను ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుల తరబడి భరించరాని నొప్పులతో ఇబ్బందులు పడుతున్నా మని, వేలకు, వేలు ఆసుపత్రులకు ఖర్చు చేస్తున్నామని పలువురు గ్రామస్థులు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా సచివాల యం వద్ద నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు వైద్యులు సతీష్ కుమార్ మాట్లాడుతు పలువురు బాధితులు వైద్య పరీక్షలు నిర్వహించామని టువంటి జబ్బు లేదని తేలిందనీ తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అధికారులు గ్రామంలోని మంచినీటి పైప్‌లైన్ శుభ్రం చేసి, నీటిని శుద్ధి చేసి, ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పారిశుధ్యాన్ని పూర్తిగా మెరుగు పరచాలన్నారు. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు తిరుమల శెట్టి నరసింహారావు గ్రామస్తులను పరామర్శించి సమస్యను తెలుసుకున్నారు. మెడికల్ క్యాంప్‌లోని వైద్యులతో సమస్యల గురించి మాట్లాడారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి

నగర పరిధి లోని గుంటూరు ఛానల్ వద్ద నివాసం ఉంటూ ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్న హేమలత అనే మహిళ వైద్య ఖర్చులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం బుధవారం అందించారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధిత మహిళ భర్త జయపాల్‌కు నగదు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిలకా కార్తీక్, నాయకులు గోలి సాంబశివరావు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

వైసిపి అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి వైఎస్‌ఆర్సీపి నుండి పోటీ చేస్తున్న మురుగుడు లావణ్య గెలుపు ఖాయమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం విజే కాలేజీకి ఎదురుగా ఉన్న విఘ్నేశ్వర స్వామి ఆలయం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ జగన్ హన్ రెడ్డి ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమం కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు వైద్య శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

సమాజంలో మానసిక ఒత్తిడికి గురయ్యే వృత్తులలో జర్నలిజం కూడా ఒకటని , ఎప్పటి కప్పుడు బీపీ షుగర్ పరీక్షలు చేయించు కుంటూ, తగు జాగ్రత్తలు తీసుకుంటే సమస్యను అధిగమించ వచ్చునని సిద్ధార్థ మెడికల్ కాలేజీ రిటైర్డు ప్రొఫెసర్, నిమ్రా మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే సత్యనారాయ ణరావు అన్నారు. మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో బుధవారం జర్నలిస్టుల ప్రత్యేక వైద్య శిబిరంలో ఆయన మాట్లాడేరు. ఈ మేరకు పలువురు పాత్రికేయులకు, ఇంటర్నెట్ టెక్నీషియన్స్‌కు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో , ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బి దయాకర్, సీనియర్ జర్నలిస్ట్ కే. రూఫస్,ఉచిత వైద్య శిబిర నిర్వాహక ప్రతినిధులు డాక్టర్ ఎన్. అనీల్ కుమార్, డాక్టర్ రోహిణీ, వైద్య సహాయకులు ఏ. డేవిడ్, జే.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తిదారులకు జంబో గొడుగులు

ప్రజాశక్తి - మంగళగిరి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంగళ గిరి వారు రానున్న మండు వేసవిలో పెరగుతున్న ఎండల దృష్ట్యా రహదారుల వెంబడి చిన్న, చిన్న వృత్తిదారులకు, చిరువ్యాపారులకు ఉచితంగా జంబో గోడుగు లను పంపిణీ చేస్తున్నట్లుగా ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఇసునూరి అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాసరావు బుధవారం జరిగిన విలేకరుల సమావేశం తెలిపారు. జంబో గోడుగు కావలసిన వారు ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ మంగళగిరి వారి ఫోన్ నెంబర్ 9492085544 కు ఫోన్ చేసి వివరములు తెలియచేసి దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఎంపిక చేయబడిన పేదలకు జంబో గోడుగులు ఉచితంగా అందజేయబడతాయని తెలిపారు.

మాట్లాడుతున్న రెడ్ క్రాస్ ప్రతినిధులు

అంబరాన్నంటిన బాలల సంబరాలు

చిలువూరులో నిర్వహించిన బాలోత్సవంలో సందడి చేసిన విద్యార్థులు

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

-ప్రజాశక్తి-తెనాలి/తెనాలిరూరల్

బాలల పండుగ 'బాలోత్సవం'లో విద్యార్థులు సందడి చేశారు. ఆటపాటలతో కేరింతలు కొట్టారు. ఆకాశమే హద్దుగా కొత్త లోకంలో విహరించినట్లుగా విభిన్నమైన అనుభూతిని పొందారు. వీక్షకులను మైమరపించే రీతిలో సాగిన బాలోత్సవంలో విద్యార్థులలో పాటు తల్లిదండ్రులు కూడా అవధుల్లేని అనుభూతిని పొందారు. దుగ్గిరాల మండలం చిలువూరు కాట్రగడ్డ వెంకటసుబ్బయ్య ఉన్నత పాఠశాల ఈ సంబరాలకు వేదికైంది. నూరేళ్ళ చరిత్ర కలిగిన పాఠశాల్లో విద్యార్థుల సందడి పాఠశాల గత వైభవాన్ని కూడా గుర్తు చేసిందనటంలో ఏమాత్రం సందేహం లేదు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం సహకారంతో దుగ్గిరాల మండల స్థాయి బాలోత్సవం బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని 33 పాఠశాలల విద్యార్థులు దాదాపు 1200 మంది వరకూ పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కూడా హాజరు కావటంతో ఆ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పండుగ వాతావరణాన్ని తలపించింది. అంతకు మించి అన్నట్లుగా ఒకరిని మించి ఒకరు ఆటపాటల్లో విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ వేడుకలకు పాఠశాల ఆవరణలో రెండు వేదికలను ఏర్పాటు చేశారు. ప్రముఖ చిత్రకారుడు సూర్యదేవర సంజీవ్‌దేవ్ వేదికపై ప్రారంభోత్సవ సభ, కళావాచస్పతి కొంగర జగ్గయ్య వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులను సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్‌గా విభజించి సాంస్కృతిక, అకడమిక్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. సభలో ముఖ్యఅతిథి, పాఠశాల శాస్వత ట్రస్టీ కాట్రగడ్డ నారాయణరావు, చిలువూరు రంగిశెట్టి ఫౌండేషన్ సభ్యులు రంగిశెట్టి రమేష్, మండల విద్యాధికారి 2 ఎం.లక్ష్మినారాయణ, గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యమ్మ, ఎంపిటిసి మరియా రోజమ్మ, మాజీ జెడ్పీటిసి యేళ్ళ జయలక్ష్మి, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎఎన్ కుసుమకుమారి, నిర్వాహక కమిటీ సభ్యులు గాదె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెదపాలెం హైస్కూల్ విద్యార్థులు

ఉరకలేసే ఉత్సాహంతో దేశం మనదే.. తేజం మనదే..

ప్రజాశక్తి-తెనాలి

బాలోత్సవంలో మండల పరిధిలోని పెదపాలెం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సందడి చేశారు. ఆందరి దృష్టినీ ఆకర్షించారు. దేశం మనదే..తేజం మనదే.. పాటలకు డ్యాన్సలతో హోరెత్తించారు. విద్యార్థులంతా స్వరం కలిపి ఉద్రూతలూగిపోయారు. అలాగే ఏకపాత్రాభినయం, ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో రాణి రుద్రమదేవి, తెలుగమ్మాయి, భరతమాత వేషధారణలో అలరించారు. పాఠశాల నుంచి వచ్చిన 50 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పోటీల్లో పాల్గొన్నట్లు ఉపాధ్యాయిని సిహెచ్ రజని చెప్పారు.

నచ్చిన పాట పాడు.. వచ్చిన ఆట ఆడు..

విభాగాల వారీగా నిర్వహించిన పోటీలివే...

బాలబాలికలను ఉత్తేజ పరిచేందుకు దాదాపు 36 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం, వెస్టన్ డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్, విచిత్ర వేషధారణ, ఏకపాత్రాభినయం, దేశభక్తి గీతాలు, ఇదే ఆవరణలోని ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 'నచ్చిన పాట పాడు-వచ్చిన ఆట ఆడు', తెలుగు ఇంగ్లీష్‌లో రైమ్స్ పోటీలు నిర్వహించారు. అలాగే అకడమిక్ విభాగంలో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో వ్యాసరచ. చిత్రలేఖనం, మాప్ డ్యాన్స్, మెమోరి టెస్ట్, వక్తృత్వం, పద్యభావం, కథ చెప్పటం, మట్టితో బొమ్మలు చేయటం వంటి 36 అంశాల్లో పోటీలు నిర్వహిం చారు. విజేతలకు ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను నిర్వాహకులు ప్రకటించారు.

బాలోత్సవం వేదిక పంచుకున్న బాలబంధు



బాలబంధు బిరుదాంకితులు, ప్రముఖ సాహితీ వేత్త, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత 90 సంవత్సరాల అలపర్తి వెంకట సుబ్బారావు బాలోత్సవం వేదిక పంచుకున్నారు. తెనాలి మండలం అంగలకుదురు గ్రామానికి చెందిన అలపర్తి వీరయ్య, కౌశల్య దంపతుల కుమారుడు వెంకట సుబ్బారావు ప్రజాశక్తితో మాట్లాడారు. తన తండ్రి గ్రామ సర్పంచ్‌గా పనిచేయటంతో తనను అంతా ప్రెసిడెంట్ గారి అబ్బాయిగా పిలిచే వారన్నారు. తెనాలిలో ఏడవ తరగతి వరకూ చదివిన ఆయన స్వశక్తితో సాహిత్యంలో పట్టు సాధించారు. ఆయన రచన 'పలక చెక్క-బలపం ముక్క' తనకు ఎంతో పేరు తెచ్చిందన్నారు. 1983లోనే తన తొలి రచన ప్రచు రితమైందన్నారు. మొత్తంగా ఆయన 23 పాటలు రచనలు చేశారు. ప్రజాశక్తిలో పనిచేసే రావెళ్ళ శ్రీనివాస రావుతో పరిచయం పెంచుకున్న ఆయన ప్రజాశక్తి బావజాలాన్ని అవగతం చేసుకున్నారు. ఆయన రచనలు చిన్నారి శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో రెండేళ్ళపాటు ప్రచురితమయ్యాయని చెప్పారు. తనకు ఐదుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారని, మానసిక ప్రశాంతతే తన ఆరోగ్య రహస్యమని చెప్పారు.

రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు, ప్రవర్తన నియమావళి అమలుకు సంబంధించి అధికారులను, ప్రత్యేక బందాలను నియమించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఓ పెద్దిరోజాతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆప్ నాయకులు డాక్టర్ టి.సేవాకుమార్ బిఎస్‌పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, సిపియం నుండి పాశం రామారావు, కాంగ్రెస్ నుండి బి.సునీల్, టిడిపి నుండి ఎన్.ఓంకార్ , వైసిపి నుండి ఎ.జోసఫ్‌కుమార్ పాల్గొన్నారు. ఎన్నికల నియమావళికి సంబంధించి పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు :సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చే ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాజకీయపార్టీలు, ఎన్నికల్లో పోటిచేసే అభ్యర్థులు ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో సార్వత్రిక ఎన్నికలు-2024పై రాజకీయపార్టీల ప్రతినిధులకు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పర్యవేక్షణకు నియమించిన ప్రత్యేక బృందాల నోడల్ అధికారులకు, నియోజకవర్గస్థాయి మాస్టర్ ట్రైనర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ రాజకుమారి మాట్లాడుతూ ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలకు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నామినేషన్లు, పోలింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. పార్లమెంట్‌కు జిల్లా ఎన్నికల అధికారి, నియోజకవర్గాలకు ఎన్నికల సంఘం నియమించిన అధికారి రిటర్నింగ్ అధికారి నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఎన్నికల ప్రవర్తన నియామవళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి నియమించిన ప్రత్యేక బృందాలు నిబంధనలు ఉల్లంఘనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. నామినేషన్ దాఖలు స్క్రూట్నీ ప్రక్రియ, వాటికి అవసరమైన పత్రాలు, ఎన్నికల ప్రచారానికి తీసుకోవాల్సిన అనుమతులు, పాటించాల్సిన నిబంధనలు, పోలింగ్ రోజు అభ్యర్థులు, వారి తరుపు ఏజెంట్లు నిర్వర్తించాల్సిన విధులు, తదితర అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.కార్యక్రమంలో సార్వత్రిక ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, ఆర్డీవో పి.శ్రీఖర్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కె.స్వాతి, ఆప్ నాయకులు డాక్టర్ టి. సేవాకుమార్, బిఎస్‌పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి డి.శ్రీనివాస్, సిపియం నుండి పాశం.రామారావు, కాంగ్రెస్ నుండి బి.సునీల్, టిడిపి నుండి ఎన్.ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతారణానికి పార్కుల అభివృద్ధి

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణానికి, పచ్చదనం పెంపునకు పలు పార్కులను అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక 3వ డివిజన్‌లోని బాలాజీ నగర్‌లో వంగవీటి మోహన్‌రంగా నగర పాలక సంస్థ పార్క్ రూ.35 లక్షలతో, 9వ డివిజన్‌లోని ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద పొత్తూరి లక్ష్మయ్య పార్క్ రూ.31 లక్షలతో నగర పాలక సంస్థ అభివృద్ధి చేసిన పార్కులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు పార్కులను ఆధునిక హంగులతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్, 9వ డివిజన్ లో ప్రారంభించిన పార్కులలో వాకింగ్ ట్రాక్, ఓపెన్‌జిమ్, పిల్లల ఆట వస్తువులు, గ్రీనరి ఇంకా ఇతర అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. ఇప్పటికె నగరంలోని అనేక పార్కులు, ముఖ్యంగా గాంధి పార్కును అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా, కార్పోరేటర్లు పోలవరపు జ్యోతి వెంకటేశ్వరరావు, ఇద్రి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్కులను ప్రారంభిస్తున్న మేయర్, తదితరులు